మీ గళం.. మా కలం...

నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 93474 45050

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :76 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 13-08-2024 పేజీలు :4 వెల : 2రూ

తెలంగాణలో హ్యుందాయ్ కొత్త మెగా టెస్టింగ్ సెంటర్..

నమస్తే హైదరాబాద్ : తెలంగాణకు పెట్టుబడులు వెల్లువ కొనసాగుతోంది. పెట్టుబడులే లక్ష్యంగా విదేశీ పర్యటన చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి బృందం.. ప్రస్తుతం దక్షిణ కొరియాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. అమెరికాలో పర్యటించిన రేవంత్ రెడ్డి బృందం.. 19 కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుని.. 31 వేల కోట్లకు పైగా పెట్టుబడులు రాబట్టగా.. దక్షిణ కొరియాలోనూ అదే వేటలో ఉన్నారు. ఈ క్రమంలోనే.. ప్రపంచ ప్రఖ్యాత హ్యుందాయ్ మోటార్స్సంస్థ ప్రతినిధులతో భేటీ అయిన రేవంత్ రెడ్డి.. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. ఈ క్రమంలోనే.. తన సరికొత్త మెగా టెస్టింగ్ సెంటర్‌ను తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు హ్యుందాయ్ మోటార్స్ ముందుకొచ్చింది.హ్యుందాయ్ మోటార్స్ అనుబంధ హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా తెలంగాణలో మెగా టెస్టింగ్ సెంటర్ ఏర్పాటు కానుంది. భారీ ఎత్తున ఏర్పాటు కానున్న మెగా టెస్టింగ్ సెంటర్‌లో ఆటోమేటివ్ టెస్ట్ ట్రాక్ సదుపాయంతో పాటు అత్యాధునిక టెస్ట్ కార్ల తయారీ సౌకర్యం (%జుఎ%లతో సహా) ఉంటుంది. తెలంగాణలో హ్యుందాయ్ మెగా టెస్టింగ్ సెంటర్ ఏర్పాటు ద్వారా అనుబంధ సంస్థలు కూడా రానున్నాయి. తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగానూ భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి.మెగా టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుతో పాటు.. హైదరాబాద్‌లో ఇప్పటికే ఉన్న ఇంజినీరింగ్ కేంద్రాన్ని ఆధునీకరించి, విస్తరించడానికి కూడా పెట్టుబడులు పెట్టనున్నట్లు హ్యుందాయ్ మోటార్స్ తెలిపింది. తెలంగాణలో ఇప్పటికే ఉన్న ఇంజనీరింగ్ సెంటర్ విస్తరణతో పాటు కొత్తగా మెగా టెస్టింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం ఆసియా పసిఫిక్ ప్రాంతంలో తమ వ్యాపార విస్తరణకు ఎంతో కీలకమని హ్యుందాయ్ మోటార్స్ ప్రతినిధులు తెలిపారు. ఇలాంటి అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి హ్యుందాయ్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రపంచ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అనుకూలమైన వాతావరణం, ప్రభుత్వం విధానాలు తెలంగాణలో ఉన్నాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. హ్యుందాయ్ మోటార్స్ సంస్థ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో సీఎంతో పాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు కూడా ఉన్నారు.

కవిత బెయిల్ పిటిషన్.. ఈడీ, సీబీఐలకు సుప్రీం నోటీసులు

నమస్తే హైదరాబాద్ : దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్ట్ అయి ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత బెయిల్ ఇవ్వాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈనెల 9న బెయిల్ కోరుతూ ఆమె తరుపు న్యాయవాదులు సుప్రీంలో పిటిషన్ వేశారు. ఈ బెయిల్ పిటిషన్‌పై నేడు సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ విశ్వనాథ్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం పిటిషన్‌ను విచారించింది. ఈ మేరకు వాదనలు విన్న న్యాయస్థానం ఈ సమయంలో కవితకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది.ప్రతివాదుల వాదనలు వినకుండా మధ్యంతర బెయిల్ మంజూరు చేయలేమని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రతివాదులైన కేంద్ర దర్యాప్తు సంస్థలు ఈడీ, సీబీఐలకు కౌంటర్ దాఖలు చేయాలంటూ సుప్రీం ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో కవిత తరపు లాయర్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ.. కేంద్ర దర్యాప్తు సంస్థలకు నోటీసులు ఇచ్చిన తర్వాత సోమవారం విచారించాలని ధర్మాసనాన్ని విజ్ఞప్తి చేశారు. గత ఐదు నెలలుగా కవిత తీహార్ జైలులోనే ఉన్నారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. సీబీఐ, ఈడీ కేసుల్లోనూ ఛార్జిషీట్లు దాఖలయ్యాయనే విషయాన్ని కోర్టు ముందుంచారు.ఇప్పటి

2లో

కేసీఆర్ సంప్రదాయాన్ని ఫాలో అవుతున్న రేవంత్ రెడ్డి..

నమస్తే హైదరాబాద్ : తెలంగాణ ఏర్పడిన పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి.. తనదైన పాలనతో ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలోనే.. సంచలన నిర్ణయాలు తీసుకుంటూ పాలనలో తమ మార్క్ చూపిస్తున్నారు. అయితే.. పదేళ్లు తెలంగాణను పాలించిన బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర ఆరోపణలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానంటూ ఘాటు వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు.. ప్రగతిభవన్‌ను ప్రజాభవన్‌గా, 'టీజీ'ని 'టీఎస్'గా మార్చటంతో పాటు రాష్ట్రంలో అమలవుతున్న పథకాల పేర్ల నుంచి మొదలు తెలంగాణ లోగో, తెలంగాణ తల్లి విగ్రహం, రాష్ట్ర గీతంలో మార్పుల వరకు

తెలంగాణలో మరో టూరిజం హబ్..

నమస్తే హైదరాబాద్ : తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో టూరిజం హబ్‌ను అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే.. ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లిని టూరిజం హబ్‌గా మార్చనున్నట్టు భట్టి విక్రమార్క ప్రకటించారు. మండల కేంద్రంలో ఉన్న బౌద్ధ స్తూపాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. నేలకొండపల్లిలోని బౌద్ధ స్తూపం ఒకటో శతాబ్దం నాటిదని.. 8 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ స్థూపం దక్షిణ భారతదేశంలోనే పెద్దదని భట్టి విక్రమార్క తెలిపారు. నేలకొండపల్లిలో బుద్దిస్ట్ మ్యూజియం ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు స్పష్టం చేశారు. అండర్ గ్రౌండ్‌లో ఆనాటికి సంబంధించిన శిలలు ఉన్నాయని తెలిపారు. బౌద్ధ స్థూపాన్ని ఇండియాలనే ది బెస్ట్‌గా తీర్చిదిద్దుతామని చెప్పుకొచ్చారు.ఇందుకోసం డీపీఆర్ సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను భట్టి విక్రమార్క ఆదేశించారు. అభివృద్ధికి కావల్సిన నిధులు మంజూరు చేస్తామని విక్రమార్క తెలిపారు. 10 కోట్లు కేటాయింపులతో పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఆర్కియలాజికల్ డిపార్ట్‌మెంట్‌తో కలిసి అభివృద్ధి చేస్తామన్నారు. బౌద్ధిస్తులతో కలిసి ఫెస్టివల్ పెట్టాలన్నారు. పాశ్చాత్య దేశాల్లో.. ప్రతి వారంలో రెండు రోజుల పాటు బుద్ధిజం బోధనలు చేస్తారని.. మనం కూడా వారానికి ఒక రోజు బుద్ధిజం పేరుతో పర్యాటించాలని భట్టి సూచించారు.నేలకొండపల్లికి మరో ప్రత్యేకత కూడా ఉందని.. ఇది భక్తరామదాసు జన్మస్థలమని.. దీన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో నిర్మించిన పాలేరు రిజర్వాయర్ కూడా ఓ ప్రత్యేకత అని.. ఈ మూడింటిని అభివృద్ధి చేయడం ద్వారా పర్యాటకులను విశేషంగా ఆకర్షించొచ్చని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పర్యాటక రంగానికి పెద్ద పీట వేస్తుందని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. ఇప్పటికే అంతర్జాతీయ స్థాయి పర్యటకులను నేలకొండపల్లి ఆకర్షిస్తోందని.. ఇంకా ఎక్కువ మంది ఈ కేంద్రాలను సందర్శించేలా వసతులు మెరుగుపరచాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.

నా అవయవాలు దానం చేస్తున్న'.. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ప్రతిజ..

నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, ఆగస్టు 13: హైదరాబాద్?లో అవయవదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కామినేని ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అదనపు డీజీపీ, ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ పాల్గొన్నారు. మన దేశంలో ఎవరైనా మరణించిన తర్వాత వారి దేహాలను ఖననం లేదా దహనం చేస్తుంటారని తెలిపారు. అలా చేసేముందు వారి శరీరంలో ముఖ్యమైన అవయవాలు దానం చేస్తే మరో 8 ప్రాణాలు బతుకుతాయని సజ్జనార్ తెలిపారు. తాను

2లో

శిథిలావస్థలో ఆ ప్రాజెక్టు.. పక్క రాష్ట్రానికి తరలిపోతున్న సాగునీరు..

నమస్తే హైదరాబాద్ : అక్కడ సాగునీటి వసతే లేదు. భూగర్భ జలాలూ అంతంత మాత్రమే. కానీ, ఆ ప్రాంతంలో ఒక ప్రాజెక్ట్ ఉంది. అందులోకి వచ్చిన నీటిని ఒడిసిపట్టుకోలేక పోతున్నారు. మన రాష్ట్రం వదిలేసిన నీటితో కర్నాటక రాష్ట్రం ఏకంగా ఒక ప్రాజెక్టునే నిర్మించింది.. ఇంతకీ ఈ పరిస్థితి ఎక్కడుంది..? ఎందుకా పరిస్థితి ఏర్పాడింది. అర్థ శతాబ్ధం చరిత్ర గల ఆ ప్రాజెక్టు ఎందుకు ఇలా మారిపోయిందో ఇప్పుడు చూద్దాం.ఆ ప్రాంతంలో ఎండాకాలం వచ్చిదంటే పంటలకు సాగు నీరుండదు. వర్షం పడితేనే పంట పండేది. భూగర్భ జలాలు కూడా అతంత మాత్రమే. బంగారంలాంటి భూములున్నా..సాగునీరు లేక ఇబ్బందులు పడాల్సిందే. ఇలాంటి పరిస్థితిలో జహీరాబాద్ ప్రాంత రైతులకు ఓ ఒయాసిస్సులా ఉంది నారింజ ప్రాజెక్టు. ప్రతి ఏటా రెండు నుండి నాలుగు టిఎంసిల నీరు ఈ వాగులో ప్రవహిస్తుంది. కానీ, ఇందులో ఒక్క చుక్క కూడా ఈ ప్రాంతానికి ఉపయోగపడుదు. దీనికి కారణం పూడిక తీయకపోవడం. దీని బాగుకోసం ప్రభుత్వలకు ఎన్నిసార్లు ఈ ప్రాంత రైతులు మొరపెట్టుకున్నా ప్రయోజనం శూన్యం. నారింజ ప్రాజెక్ట్?లో ఉండాల్సిన నాలుగు టిఎంసిల నీరు ఏమవుతుందని ప్రశ్నిస్తే.. అధికారుల నుండి సమాధానం ఉ ఒడదు.

2లో

కవిత బెయిల్ పిటిషన్.. ఈడీ, సీబీఐలకు సుప్రీం నోటీసులు

వరకు కేసులో 493 మంది సాక్షుల విచారణ జరగిందన్నారు. మహిళగా సెక్షన్ – 45 ప్రకారం కవిత మధ్యంతర బెయిల్‌కు అర్హురాలని వాదనలు వినిపించారు. అయితే కవిత తరుపు న్యాయవాది వాదనలను సుప్రీం ధర్మాసనం తోసిపుచ్చింది. ప్రస్తుతం బెయిల్ ఇవ్వటం కుదరదని స్పష్టం చేసింది. కేంద్ర దర్యాప్తు సంస్థలకు నోటీసులు జారీ చేస్తూ.. ఈ నెల 20న కేసుపై తిరిగి విచారణ చేపడతామని వాయిదా వేసింది.

కేసీఆర్ సంప్రదాయాన్ని ఫాలో అవుతున్న రేవంత్ రెడ్డి..

తనదైన మార్క్ ఉండేలా చూసుకుంటున్నారు. ఇన్ని మార్పులు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కొన్ని విషయాల్లో మాత్రం కేసీఆర్‌ను ఫాలో అవుతుండటం గమనార్హం.మొన్నటి కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం చేశారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. కేసీఆర్ బాటలోనే తన నిరసన వ్యక్తం చేశారు. నీతి ఆయోగ్ సమావేశాన్ని బైకాట్ చేస్తూ.. నరేంద్ మోదీ ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. కాగా., ఇప్పుడు మరో విషయంలోనూ కేసీఆర్‌ను ఫాలో అవనున్నట్టు తెలుస్తోంది. తెలంగాణలో తొలిసారి అధికారంలోకి వచ్చిన తర్వాత వస్తున్న స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించాలని యోచిస్తోంది. ఈమేరకు ఏర్పాట్లు కూడా చేస్తోంది. అయితే.. తెలంగాణ ఆవిర్భావం నుంచి 2023 స్వాతంత్ర్య వేడుకల వరకు.. మాజీ సీఎం కేసీఆర్.. గోల్కొండ కోటపైనే జెండా ఎగురవేయగా.. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించనున్నట్టు తెలుస్తోంది.ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి గోల్కొండ కోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. దీంతో.. గోల్కొండలో పంద్రాగస్టు కోసం జరుగుతున్న ఏర్పాట్లను.. అమెరికా పర్యటన ముంగించుకుని తిరిగి వచ్చిన సీఎస్ శాంతికుమారి సోమవారం పరిశీలించారు. వేడుకల సమయంలో వర్షం కురిస్తే.. తడవకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని అధికారులను శాంతి కుమారి ఆదేశించారు. వీఐపీలు రానున్న నేపథ్యంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా బందోబస్తు, ట్రాఫిక్ ఏర్పాట్లు, పార్కింగ్‌పై దృష్టి సారించాలని పోలీసులను ఆమె ఆదేశించారు. కాగా.. ఈ స్వాతంత్ర్య వేడుకల్లో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.అయితే.. సీఎం రేవంత్ రెడ్డికి.. రాజుల సంప్రదాయాలు, కోటలు ఇలాంటి విషయాలను ఎంత మాత్రం ఇష్టం ఉండదన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ విషయాన్ని ఆయనే చాలా సందర్భాల్లో పంచుకున్నారు. కాగా.. ఇప్పుడు గోల్కొండ కోటపై జెండా ఎగరేయటం.. అది కూడా కేసీఆర్ ఆరభించిన సంప్రదాయాన్ని కొనసాగించటమనేది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

నా అవయవాలు దానం చేస్తున్న'.. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ప్రతిజ..

మరణానంతరం తన అవయవాలు దానం చేస్తున్నట్లు ఈ రోజు ప్రతిజ్ఞ చేస్తున్నానని తెలిపారు. ప్రజలందరూ కూడా ఈ విషయంలో ముందుకు రావాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతియేటా ఆగస్టు 13వ తేదీని ప్రపంచ అవయవదాన దినోత్సవంగా చేసుకుంటారని తెలిపారు.ఈ మహాయజ్ఞంలో ప్రజలందరూ ముందడుగు వేసి, అవయవదాతలుగా మారాలన్నారు. ఇటీవల ఇలాంటి కార్యక్రమం తాను చూడలేదన్నారు. అవయవదానం గురించి అవగాహన కల్పించేందుకు ఇది బాగా ఉపయోగపడుతుందని తనకు విశ్వాసం ఉందని తెలిపారు. మన రాష్ట్రంలోనే కాకుండా దేశంలో కూడా అవయవదానం విషయంలో చాలా అవగాహన రావాలన్నారు. కొన్ని లక్షల మంది అవయవాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సమాచారం ప్రకారం గత సంవత్సరం దేశంలో 18,378 డొనేషన్లు అయితే, వాటిలో లైవ్ డొనేషన్లు 15,436 అని తెలిపారు. అలాగే కెడావర్ డొనేషన్లు 2,942 ఉన్నాయని తెలిపారు. దేశంలో ఒక ట్రాన్స్‌జెండర్ కూడా అవయవదానం చేయడం విశేషం అని ఈ సందర్భంగా గుర్తుకు చేసుకున్నారు.

శిథిలావస్థలో ఆ ప్రాజెక్టు.. పక్క రాష్ట్రానికి తరలిపోతున్న సాగునీరు..

జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని నారింజవాగు కోహీర్లో పుడుతుంది. కోహీర్, ఝరాసంగం, జహీరాబాద్ మండలాల మీదుగా ప్రవహించి కర్నాటకలోకి వెళ్లుతుంది. అక్కడి నుండి మంజీరా నదిలో కలిస్తుంది. దీనిపై జహీరాబాద్ మండలం కొత్తూరు.బి వద్ద నారింజ డ్యాం నిర్మించారు. 2 నుంచి 3 టిఎంసిల సామర్థ్యంలో దీనిని నిర్మించగా 6 వేల ఎకరాలకు సాగునీరు అందివ్వాలన్నది దీని లక్ష్యం. 1970 డిసెంబర్ 20న దీని నిర్మాణం పూర్తైంది. ఆ తరువాత దీనిని ఎవరూ పట్టించుకోలేదు. 2.3 టిఎంసిల సామర్థ్యమున్న ప్రాజెక్టు కాస్తా.. అర టిఎంసికి చేరింది. పూడిక భారీగా చేరడంతో నీటి నిలువ సామర్థ్యం భారీగా పడిపోయింది. ఉన్న నీరైనా అలాగే ఉంటుందా అంటే అదీ లేదు. డ్యాం గేట్ల మెయింటనెన్స్ సరిగా లేకపోవడంతో వచ్చిన నీరంతా కర్ణాటకకు వెళ్లిపోతుంది. ప్రతి ఏటా రెండు టిఎంసిల నుండి నాలుగు టిఎంసిల నీరు పక్క రాష్ట్రంమైన కర్ణాటకకు వెళ్లిపోతోంది. ఇక్కడ ఉన్న ప్రభుత్వాలు నారింజ ప్రాజెక్టు నీటిని పట్టించుకోలేదు కానీ, కర్ణాటక రాష్ట్రం మాత్రం ఈ నీటిని ఒడిసి పట్టుకుంది. దీంతో ఏకంగా కర్ణాటకలో కారింజ పేరున 9 టిఎంసిల ప్రాజెక్టును నిర్మించింది. దీని ద్వారా ఆ ప్రాంతంలో భారీగా సాగు, తాగునీటికి వాడుకుంటోంది. ఫలితంగా నారింజ నుండి తిరిగి మంజీరాలోకి నీరు చేరడం లేదు. దీన్ని గమనించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం నారింజ ప్రాజెక్ట్ రిపేరు చేయడనికి కొంత నిధులను విడుదల చేసింది. కానీ ఇక్కడ ఉన్న అధికారులు ఎవ్వరు కూడా సరిగ్గా పనిచేయలేదు. దీని కారణంగా నారింజ ప్రాజెక్టులోని నీరు మొత్తం ఎల్లప్పుడు పక్క రాష్ట్రం అయిన కర్ణాటకకు వృథాగా పోతున్నాయి. ఈ నారింజ ప్రాజెక్టు కింద 6 వేల ఎకరాలు సాగుకావాల్సిఉంది. 50 సంవత్సరాలు గడుస్తున్నా కాలువల నిర్మాణం మాత్రం పూర్తి కాలేదు. నిజంగా చెప్పాలంటే నిర్మాణం కూడా ప్రారంభము కాలేదు. ఫలితంగా ఒక ఎకరా కూడా సాగులోకి రాలేదు. నీరు నిలువ ఉంటే కనీసం భూ గర్భ జలాలు అయినా పెరిగేవి.. గేట్లు సరిగా లేకపోవడంతో నీరంతా వృధాగా వెళ్లిపోతుందని అంటున్నారు స్థానికులు.

వరద నీటి సమస్యని వెంటనే పరిష్కరించాలి..



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటో వార్డు ప్రగతి నగర్ కాలనీలో చెంగిచెర్ల చెరువు నుండి కిందికి ప్రవహిస్తున్న వరద నీరు మరియు మురుగు నీరు సమస్యపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నిర్వహిస్తున్న ప్రజావాణి లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారికి వినతి పత్రము అందించారు కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈసమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమములొ రమణా రెడ్డి, శ్యామ్ రావు, వెంకన్న, కైసర్, దేవేందర్, నరసింహ , శ్రీనివాస్ మరియు సుమా కాలనీ వాసులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్):124 డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారి ఎల్లమ్మచెరువు వద్ద ముపై లక్షల రూపాయల నిధులతో జరుగుతున్న రోడ్డు విస్తరణ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, ఎ ఈ శ్రావణి తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వెళ్లే ఈ ప్రధాన రహదారిలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంది కాబట్టి రోడ్డు విస్తరణ పనులు వేగవంత చేసి పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రాఫిక్ సంబంధిత సమస్యల గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, తగిన చర్యలు చేపట్టి ట్రాఫిక్ సమస్యను నియంత్రించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, భాస్కర్ రెడ్డి, సంతోష్ బిరాదర్, ఉమేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు

స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే

నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి):స్వచ్ఛదనం – పచ్చదనంలో భాగంగా కె.పి.హెచ్.బి.కాలనిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ,కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మొక్కలు నాటారు.
వర్షం నీటి వల్ల, డ్రైనేజీ వల్ల, వన్ సీటీ, లోద,మలేషియన్ టౌన్ షిప్ ప్రాంతాలలో ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ఆప్రాంతాన్ని పరిశీలించారు.. –
కే.పి.హెచ్.బి కాలనీ లోని 1వ ఫేస్, 3వ ఫేస్, 7వ ఫేస్ లోని దొబి ఘాట్ లను మోడల్ దోభి ఘాట్ లుగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం అధికారులకు తెలిపారు –
వర్షాలు వచ్చినప్పుడు దొభీ ఘాట్ వద్ద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు.
ఈ సందర్భంగా వీలైనంత త్వరగా పనులు చేపడతామని సానుకూలంగా స్పందించారు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

realme Shot on realme X7 Max
2024 08 12 07:00

పూజారి శ్రీనివాస్ చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

కొండూరు శ్రీనివాస్ శర్మ గారు

: దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని పెద్దమదూరు గ్రామానికి చెందిన పూజారి శ్రీనివాస్ గత వారం కింద హార్ట్ ఎటాక్ రావడం వల్ల మరణించారు. సోమవారం విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మృతిచెందిన పూజారి శ్రీనివాస్ ఇంటి దగ్గరికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు, ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, పూజారి శ్రీనివాస్ గుండెపోటుతో మరణించడం చాలా బాధాకర విషయమని అన్నారు, భగవంతుడు ఆయన ఆత్మకు శాంతించాలని కోరారు, ఈ కార్యక్రమంలోని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు

మేకపోతుల నరసింహ ను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని సింగరాజు పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మేకపోతుల నరసింహ గౌడ్ వారి భార్యకు చెయ్యికి దెబ్బ తగిలింది .సోమవారం విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నరసింహ ఇంటి దగ్గరికి వెళ్లి పరామర్శించి వారికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలోని, బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, కోతి ప్రవీణ్ గౌడ్, మండల యూత్ ఉపాధ్యక్షుడు జోగు సోమరాజు, రచ్చ ఎల్లప్ప, అన్నారాపు యాదగిరి, వడ్లకొండ పద్మయ, రాపాక రోషాలు తదితరులు, కార్యక్రమంలో పాల్గొన్నారు,

బమ్మెర పోతన గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవం

-గ్రంథాలయ పితామహుడు ఎస్.ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలు

నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి):పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలోని పోతన గ్రామ గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవం, గ్రంథాలయ పితామహుడు ఎస్సార్ రంగనాథన్ జయంతి వేడుకలను పోతన సాహిత్య కళావేదిక, బమ్మెర పోతన గ్రంథాలయం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షుడు మాన్యపు బుజేందర్, గ్రంథ పాలకుడు దేవసాని ఉపేందర్ లు రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో జీవితాల్లో వెలుగులు నింపిన పుస్తకబండాగారం గ్రంథాలయమని ఆ గ్రంథాలయాల కోసం ఎంతో పరితపించి గ్రంథాలయాలను నెలకొల్పిన మహానుభావుడు గొప్ప వ్యక్తి అని రంగనాథన్ ను వారు కొనియాడారు. గ్రంథాలయాలు దేవాలయాలని, విజ్ఞాన గనులని విద్యార్థిని విద్యార్థులు యువకులు గ్రంథాలయాలను సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని బుజేందర్, ఉపేందర్ లు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు లోకేష్, రుత్విక్, సందీప్, తరుణ్, నాగరాజు, రాజేష్, శ్రీధర్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

ప్రగతి నగర్ లో వైభవంగా బోనాల పండుగ వేడుకలు..

ముఖ్య అతిథులుగా మేయర్, కార్పొరేటర్, సీనియర్ నాయకులు సదానందం.

కాప్రా/ జవహర్ నగర్, ఆగస్టు 12 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21 డివిజన్, ప్రగతి నగర్ కాలనిలో ఆదివారం, శ్రావణమాసంలో వైభవంగా బోనాల పండుగ జరుపుకున్నారు. మొదట నల్ల పోచమ్మ, ఎల్లమ్మ గ్రామ దేవతలను దర్శించుకుని బోనాలు సమర్పించి పూజలు నిర్వహించారు, ప్రత్యేక ఆహ్వానితులుగా మేయర్ శాంతి కోటేష్ గౌడ్, కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్, సీనియర్ నాయకులు సదానందం అమ్మవారికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

మేయర్ కోటేష్ గౌడ్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు మన ప్రగతి నగర్ వాసులే కాకుండా జవహర్ నగర్ ప్రజలందరి మీద ఉండాలని అమ్మవారు చల్లని దీవెనలు ప్రతి ఒక్కరి మీద ఉంచాలని కోరినట్లు తెలిపారు. అనంతరం కార్యదర్శులు శ్రీనివాస్, కుమారస్వామి మాట్లాడుతూ బోనాల పండుగకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, వారి సహాయ సహకారాలు అందించారని, భారీ ఎత్తులో కార్యక్రమాన్ని జరుపుకొనుటకు సహకరించిన కాలనీ వాసులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో బోనాల పండుగ అత్యంత వైభవోపేతంగా నిర్వహించుటకు ప్రణాళిక రూపకల్పన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల నరసింహ, ప్రకాష్ అధ్యక్ష ఉపాధ్యాయులు, కార్యదర్శులు శ్రీనివాస్ లక్ష్మీబాయి, కుమారస్వామి కోశాధికారి యాదగిరి, కమిటీ సభ్యులు గణేష్, జోజీ, శ్రీనివాస్, ప్రసాద్, బద్రి, వెంకటేష్, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

'హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్, పరిధిలోని నానక్ రామ్ గూడా నిర్వహించిన హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీలో శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా గచ్చిబౌలి వారు మాట్లాడుతూ ప్రజలందరు వారి ఇంటిపై జాతీయ జెండాను ఎగర వెయ్యాలని, వ్యక్తిగత అభిప్రాయాలు, కుల, మత, ప్రాంత అభిప్రాయ బేధాలకన్నా జాతీయభావనే అత్యుత్తమమన్నారు. ప్రతి ఒక్కరూ నా దేశం అని భావించినప్పుడే దేశ ప్రగతి సాధ్యమవుతుందన్నారు. స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తై 78 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ గారు మన దేశం మన జెండా నినాదంతో ప్రతి ఇంటిపై మన దేశ గౌరవం,మన జెండా ఎగరాలనే సంకల్పంతో ప్రత్యేకంగా ఈ కార్యక్రమంలో రూపొందించారని అన్నారు, మన దేశంలోని ప్రతి పౌరుడు మన జాతీయ జెండాను మొబైల్ వాట్స్ ఆప్ స్టేటస్ లలో, ఫేస్బుక్ , ఇన్స్టాగ్రాం ,ఎక్స్ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లలో జాతీయ జెండాను ప్రమోట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు వసంత్ కుమార్ యాదవ్, హనుమంత్ నాయక్, మీన్ లాల్, వరలక్ష్మి, శివాసింగ్, వినితా సింగ్, గోపాల్, కిషన్ , రంజిత్, సీతా, కవితా భాయి, సంకేశ్, బబ్లూ,నరసింహ, ప్రకాష్, మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ,బిఆర్ఎస్ నాయకులు

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : ప్రజా సంక్షేమమమే ప్రభుత్వం లక్ష్యమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం మాదాపూర్ డివిజన్ కు చెందిన బీజేపీ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాదాపూర్ డివిజన్ బీజేపీ పార్టీ అద్యక్షులు టివి మదన చారి, మాదాపూర్ డివిజన్ ఓబీసీ ప్రెసిడెంట్ సత్యం, శ్రీధర్,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ప్రెసిడెంట్ సంతోష్ బాబు,బీజేపీ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమ లు చేస్తూ వస్తుందని ప్రజలకు చెప్పిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లను క్రమబద్ధంగా అమలు చేస్తూ వస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ చెప్పారు. మాదాపూర్ డివిజన్ అభివృద్ధి కి మీరు ,నేను అందరం కలిసి సమిష్టి కృషి చేయాలని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని, మాదాపూర్ డివిజన్ లో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, జంగయ్య యాదవ్, అనిల్ బీజేపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిన నాయకులు మాదాపూర్ డివిజన్ బీజేపీ పార్టీ ప్రెసిడెంట్ మధన చారి, ఓబీసీ ప్రెసిడెంట్ సత్యం మరియు శ్రీధర్, చిన్న, బుజ్జి,అనిల్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ప్రెసిడెంట్ సంతోష్ బాబు, సురేష్ కుమార్,రాకేష్, బుజ్జి, రాజశేకర్, పరమేష్,రవి, జై సింగ్, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవు -ఆర్ ఐ అనిత

నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూర్ గ్రామంలో 536 సర్వే నంబర్ లో 460 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా ఆ భూమిని కబ్జా చేసే యత్నంలో గ్రామస్తులు ఏకమై అడ్డుకున్నారు ఈ విషయమై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా ఆర్ఐ ఆ భూమిని పరిశీలించి ప్రభుత్వ భూమిని కబ్జాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్ఐ అనిత అన్నారు

చరవాణిలో పరామర్శించిన ఎమ్మెల్యే యశస్వి రెడ్డి

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ వారి తల్లి పెద్ది లచ్చమ్మ ఆదివారం మృతి చెందింది . సోమవారం విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పెద్ది కృష్ణమూర్తి గౌడ్ కు ఫోన్ చేసి పరామర్శించారు,

లోతట్టు ప్రాంతాలను సందర్శించిన కార్పొరేటర్

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):సోమవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి పి ఎం సి రెండో డివిజన్ లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అవ్వడం జరిగింది అందులో భాగంగా వెంటనే స్పందించిన డాక్టర్ సుభాష్ నాయక్ మరియు వర్డ్ ఆఫీసర్, పి ఎం సి సిబ్బందిని వెంటబెట్టుకొని డివిజన్లోని అన్ని కాలనీలో లోతట్టు ప్రాంతాలను సందర్శించి ఎక్కువగా వరద ఆగి ఉన్న దగ్గర డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ తెరిపించి డ్రైనేజీల ద్వారా వరద నీళ్లను పంపించడం జరిగింది కావున డివిజన్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, కరెంట్ పోల్స్ దగ్గర గాని, ట్రాన్స్ఫార్మర్ల దగ్గర గాని, తెరిచిన వాటి దగ్గర గాని ఎవరు వెళ్లకూడదని సూచించారు

ప్రజావాణి కార్యక్రమం లో పాల్గొన్న మేయర్

బోడుప్పల్(నమస్తే హైదరాబాద్) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అనంతరం ప్రజల దరఖాస్తులను అధికారుల సమక్షంలో స్వీకరించి వాటిపై తక్షణమే చర్యలు తీసుకోమని అధికారులకీ ఆదేశాలు జా రిచేసారు ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ , బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ రామలింగం , స్థానిక కార్పొరేటర్లు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

ఘనంగా నవీన్ కుమార్ జన్మదిన వేడుకలు

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :మేడిపల్లి మండల ప్రింట్ మీడియా (టి యు డబ్ల్యూ జే హెచ్- 143) ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు సంయుక్త కార్యదర్శి నవీన్ కుమార్ జన్మదిన వేడుకలు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో కేక్ కట్ చేసి శాలువా కప్పి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గౌడిశాల సోమయ్య, కార్యదర్శి నాగభూషణం చారి, ఉపాధ్యక్షులు బండ నరసింహ, కోశాధికారి జి యం కిషోర్, కార్యవర్గ సభ్యులు రఘు పాల్గొన్నారు

సినిమా

వింత వ్యాధితో బాధపడుతున్న స్వీటీ..

సినీ పరిశ్రమకు ఏమైంది%ా% గత కొంతకాలంగా స్టార్ నటీనటులు రకరకాల వ్యాధుల బారిన పడుతున్న సంగతి వెల్లడిస్తూ సినీ ప్రియులకు షాక్ ఇస్తున్నారు. తాజాగా దక్షిణాది స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి తన ఆరోగ్యం గురించి షాక్ న్యూస్ రివీల్ చేసింది. తాను కూడా అరుదైన వ్యాధితో తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు వెల్లడించింది. తెలుగు, తమిళ, సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న అనుష్క శెట్టి.. బాహుబలి సినిమా కంటే ముందే హిందీ ప్రేక్షకుల్లో కూడా సింగం వంటి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా అనుష్క శెట్టి తన ఆరోగ్యం గురించి షాకింగ్ న్యూస్ వెల్లడించింది. తనకు అరుదైన వ్యాధి సోకిందని చెప్పింది. తాను నవ్వడం మొదలుపెడితే ఆపుకోలేనని.. అలా నవ్వుతూనే ఉంటానని ప్రకటించింది. ఇలా నవ్వుతూ మళ్లీ సాధారణ స్థితికి రావడానికి 15-20 నిమిషాలు పడుతుందని తెలిపింది.

లాఫింగ్ వ్యాధి బారిన పడిన అనుష్క

ఇటీవల ఓ ఇంటర్వ్యూలో స్టార్ హీరోయిన్ అనుష్క పలు విషయాలను పంచుకుంటూ తనకు లాఫింగ్ వ్యాధి ఉందని తెలిపింది. నవ్వడం కూడా ఒక వ్యాధి అని తెలిస్తే ఎవరైనా ఆశ్చర్యపోవచ్చు. అయితే ఎవరైనా ఒక నిమిషం లేదా రెండు నిముషాలు నవ్వుతారు. కానీ అనుష్క విషయంలో అలా జరగదు. ఆమె ఒక్కసారి నవ్వడం మొదలుపెడితే 15-20 నిమిషాల పాటు నవ్వు ఆపుకోవడం కష్టం. ఏదైనా కామెడీ సన్నివేశాన్ని చూస్తున్నప్పుడు లేదా షూట్ చేస్తున్నప్పుడు.. నవ్వుతూ అలా నేలపై పడుకుటుంది. దీంతో చాలా సార్లు షూటింగ్ కూడా ఆపేయాల్సి వచ్చిందని స్వీటీ స్వయంగా వెల్లడించింది.

ఈ అరుదైన వ్యాధి ఏమిటంటే?

అనుష్క సూడోబుల్బార్ ఎఫెక్ట్ అంటే %ూదీూ% అనే వ్యాధి బారిన పడింది. ఇది అరుదైన నాడీ సంబంధిత రుగ్మత. ఈ వ్యాధి నేరుగా మెదడును ప్రభావితం చేస్తుంది. ఈ వ్యాది సోకిన వ్యక్తి అదుపు లేకుండా నవ్వడం లేదా ఏడవడం చేస్తాడు. అనుష్క ఏ వ్యాధి బారిన పడిందో స్వయంగా ప్రకటించలేదు.. నవ్వుతూ ఏకంగా కొన్ని నిమిషాల పాటు ఉండిపోతా అని లక్షణాలు మాత్రమే చెప్పిప్పింది. దీనిని బట్టి స్వీటీ కూడా సూడోబుల్బార్ సమస్యను ఎదుర్కొంటున్నట్లు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అనుష్క చివరిసారి మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి అనే చిత్రంలో కనిపించింది. ప్రస్తుతం.. ఘటి, కథనార్ అనే సినిమాల్లో నటిస్తోంది అనుష్క.

రెడ్ పియర్ పండ్ల గురించి మీకు తెలుసా?

పండ్లు మన శరీరానికి పోషకాలను అందిస్తాయి. మీ రోజువారీ ఆహారంలో పండ్లను చేర్చుకోవడం వల్ల మీకు గొప్ప ప్రయోజనాలు లభిస్తాయి. అందుకే ప్రతి సీజన్‌లోని పండ్లను రుచి చూడాలని పిల్లలకు వైద్యుల నుంచి ఇంట్లోని పెద్దల వరకు సూచిస్తున్నారు. రెడ్ పియర్ (ఎరుపు పియర్స్). ఈ పండు వర్షాకాలంలో లభిస్తుంది. ఈ పండు ఆరోగ్యానికి ముఖ్యమైనది. రెడ్ పియర్‌ను పేదవారి ఆపిల్ అంటారు. ఈ పండు చాలా ఆరోగ్యకరమైన పండు. ఈ పండును డైట్‌లో చేర్చుకోవడం వల్ల చాలా ప్రయోజనాలను పొందొచ్చు. ఇది మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. చాలా మందికి ఈ పండు గురించి పెద్దగా తెలియదు. ఎర్రని పియర్ తినడం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయో చూద్దాం.రోగనిరోధక శక్తిని పెంచుతుంది:

రెడ్ పియర్ లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. అందుకే ఎర్రటి పియర్ పండు మీ రోగనిరోధక శక్తిని పెంచడానికి ఉపయోగపడుతుంది. ఈ పండులో రాగి మూలకాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఇది సంక్రమణకు వ్యతిరేకంగా పోరాడే శక్తిని ఇస్తుంది.

గర్భిణీ స్త్రీలకు ఉపయోగపడుతుంది:

గర్భిణీ స్త్రీలు తమ ఆహారంలో ఎరుపు రంగును ఉపయోగిస్తే, వారు చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందుతారు. ఇందులో ఫోలిక్ యాసిడ్ ఉన్నందున, ఈ పండు జన్యుపరమైన వైకల్యాన్ని నివారిస్తుంది. తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడుతుంది.జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది:

జీర్ణవ్యవస్థను మెరుగుపరచడానికి రెడ్ పియర్ కూడా ఉపయోగపడుతుంది. రెడ్ బేరిలో ఫైబర్, పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును సాధారణంగా ఉంచడానికి కూడా సహాయపడుతుంది. అలాగే ఈ పండు వినియోగం గుండె జబ్బులకు ఉపయోగకరంగా ఉంటుంది.

రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది:

రెడ్ పియర్ లో ఆంథోసైనిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును సాధారణంగా ఉంచడానికి సహాయపడుతుంది. అందువల్ల, రెడ్ పియర్‌ని ఆహారంలో చేర్చుకోవడం వల్ల టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

ఫ్రీ రాడికల్స్ నుండి రక్షణ:

రెడ్ పియర్ లో విటమిన్ ఎ, సి, కె పుష్కలంగా ఉన్నాయి. తద్వారా ఫ్రీ రాడికల్స్‌ను కాపాడుకోవచ్చు. ఈ పండులో యాంటీ ఆక్సిడెంట్ ఎక్కువగా ఉండటం వల్ల కణాలకు నష్టం జరగకుండా కాపాడుతుంది.

తేనెని ఇలా తీసుకుంటే విషంతో సమానమట

మనందరికీ తెలుసు తేనెలో ఎన్నో పోషకాలు ఉన్నాయని. అయితే, చాలా మందికి తెలియని విషయం ఏంటంటే.. తేనెని సరిగ్గా ఎలా తినాలనేది. కొన్ని ఫుడ్స్‌తో తేనెని తీసుకుంటే ఎంత మంచిదో.. మరికొన్ని ఫుడ్స్‌తో తేనెని తీసుకోవడం వల్ల అన్ని సమస్యలొస్తాయి. మరి ఆ వివరాలేంటో తెలుసుకుందాం.తేనెని అలానే తీసుకోవచ్చు. అయితే, ఎంత తినాలనే పరిమితి మాత్రం తెలిసి ఉండాలని అ. దే విధంగా.. నట్స్‌తో తినడం కూడా చాలా మంచిది. వాల్నట్స్, జీడిపప్పు, బాదం ఇలాంటి నట్స్‌తో తేనె కలిపి తినడం వల్ల టేస్టీగా ఉంటాయి. రెండింటి కలయిక ఆరోగ్యానికి చాలా మంచిది కూడా.నిజంగానే. పండ్లతో తేనె కలిపి తినడం కూడా చాలా మంచి అలవాటు. సిట్రస్ ఫ్రూట్స్‌తో కాకుండా మాములుగా మీరు తినే పండ్లని తేనెతో కలిపి తిని చూడండి. ఆ రెండి కాంబినేషన్‌కి మీరు ఫిదా అయిపోతారు.

మొక్కజొన్న తింటే బరువు పెరుగుతారా..

మొక్కజొన్నలు సాధారణంగా పసుపు రంగులో ఉంటాయి. అయితే కొన్ని చోట్ల వైట్, రెడ్, పర్పుల్, బ్లూ కలర్స్‌లో కూడా దొరుకుతాయి. ఇందులో స్వీట్ కార్న్, నార్మల్ కార్న్ ఉంటాయి. స్వీట్ కార్న్‌ని ఎక్కువగా సిటీస్‌లో బాయిల్ చేసి, గారెలు, పకోడి వంటివి చేసి ప్రిపేర్ చేస్తారు. అయితే, అదే నార్మల్ కార్న్‌తో అయితే వీటిని కాల్చి, వేయించి, గారెల్లా చేసి తింటారు. వీటిని వర్షాకాలంలో చాలా మంది ఎక్కువగా తింటారు. వీటిని పాప్‌కార్న్‌లా కూడా చేసి అమ్ముతారు. అయితే, ఇందులోని పోషకాలు, తినడం వల్ల కలిగే లాభాల గురించి తెలుసుకోండి.మొక్కజొన్నలో పిండి పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఫైబర్, విటమిన్స్, ప్రోటీన్, ఖనిజాలు ఉంటాయి. వీటితో పాటు విటమిన్ సి, థియామిన్, ఫోలేట్, మెగ్నీషియం, పొటాషియంలు ఉంటాయి. మొక్కజొన్నలో పిండి పదార్థాలు స్టార్చ్ నుండి వస్తాయి. ఇది మీరు తినే పరిమాణం బట్టి రక్తంలో చక్కెర శాతాన్ని పెంచుతాయి. అయితే.. షుగర్ లెవల్స్‌ని బ్యాలెన్స్ చేసే ఫైబర్ కూడా ఇందులో ఉంటుంది.మొక్కజొన్నలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇందులోని డైటరీ ఫైబర్ గుండెజబ్బులు, కొన్ని రకాల క్యాన్సర్స్ సహా చాలా సమస్యలన్ని దూరం చేస్తుంది. మరీ ముఖ్యంగా ఫైబర్ ఎక్కువగా తినడం వల్ల హెల్దీ జీర్ణక్రియ, గట్ సమస్యలు దూరమవుతాయి.

వర్షాకాలంలో బయటికెళ్ళినప్పుడు కచ్చితంగా ఈ బ్యాగ్ వేసుకోండి..

వర్షాకాలాన్ని చాలా మంది ఎంజాయ్ చేస్తారు. కానీ, ఈ టైమ్‌లో బయటికి వెళ్ళేటప్పుడు ఎలాంటి డ్రెస్సెస్ వేసుకోవాలి. స్టైలిష్‌గా ఎలా కనిపించాలని చాలా మంది అనుకుంటారు. అలాంటి వారు కొన్ని టిప్స్ ఫాలో అయితే ఈ టైమ్‌లోనూ ఫ్యాషన్ ఐకాన్‌గా కనిపిస్తారు. అవేంటో తెలుసుకోండి.ఈ టైమ్ చాలా వర్షాలతో మబ్బులన్నీ కమ్ముకుంటాయి. దీంతో చీకటిగా అనిపిస్తుంది. కాస్తా మూడ్ ఆఫ్‌గా అనిపిస్తుంది. అలాంటప్పుడు మంచి వైబ్రెంట్ కలర్స్ వేసుకోవాలి. దీని వల్ల చూడ్డానికి, వేసుకోవడానికి హ్యాపీగా ఉంటుంది.అదే విధంగా, ఈ సీజన్‌లో మంచి బ్రీతెబుల్ ఫ్యాబ్రిక్స్ ఎంచుకోవాలి. లెనిన్, ముల్‌ముల్, కాటన్, ఆర్గాంజ ఫ్యాబ్రిక్స్ ఎంచుకోవాలి. వీటి వల్లస్కిన్ బాగుంటాయి. వర్షాకాలంలో ఇవి కంఫర్ట్‌గా ఉంటాయి.ఈ టైమ్‌లో పొడవాటి డ్రెస్సెస్ కంటే కాస్తా పొడవు తక్కువగా ఉన్న కుర్తీస్, మిడ్డీస్ సెలక్ట్ చేసుకోండి. దీని వల్ల మురికి మీపై పడదు. మెయిన్‌గా మీకు కంఫర్ట్‌గా ఉంటుంది. లాంగ్ కుర్తీస్ కంటే.. షార్ట్ కుర్తీస్‌ని ప్రిఫర్ చేయండి. దీంతో పాటు మంచి ఫ్లోరల్ ప్రింట్స్ ఉన్న బట్టలు వేసుకోండి. పెద్ద పెద్ద బోల్డ్ ప్రింట్స్ బదులు చిన్న ప్రింట్స్ ఉన్న డ్రెస్సెస్ వేసుకోండి.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..